తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం,16.10.2024 | పేజీలు : 08
Follow :

# మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు

- డిసెంబర్ చివరి నాటికి డబుల్ బెడ్‌రూమ్ పనులు పూర్తి చేయాలి
- ఓపి విధులను వైద్యులు పకడ్బందీగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




పెద్దపల్లి,అక్టోబర్ 15(జనంసాక్షి) : జిల్లాలో మాదకద్రవ్యాలను నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు చేయాలని, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మానిపించాలని అన్నారు.విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణామాలు, మాదకద్రవ్యాల బానిసత్వం నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని, పేరెంట్స్ చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందజేయాలని కలెక్టర్ సూచించారు.డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని

మిగతా 2లో..



# జర్నలిస్టు యూసుఫ్‌ను వెంటనే విడుదల చేయాలి

## విలేకరిని జైల్లో పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 15(జనంసాక్షి) :** జర్నలిస్టు యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసు బనాయించి జైల్లో పెట్టడం అన్యాయమని, అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మెర తిరుపతిరెడ్డి, బాపురావు, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్ తదితరులు కరీంనగర్ జిల్లా జైల్లో ఉన్న జర్నలిస్టు యూసుఫ్ ను కలిసారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన విషయాలను జర్నలిస్టు యూసుఫ్ ను అడిగి తెలుసుకున్నారు. ఇతరుల కేసులో తనను ఇరికించారని, తాను ఏ తప్పు చేయలేదని, పోలీసులు కావాలని తనపై తప్పుడు కేసు పెట్టారని జర్నలిస్టు యూసుఫ్ తెలిపారు. అనంతరం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ... సిరిసిల్ల జిల్లా మీడియా

మిగతా 2లో..

## జర్నలిస్టలను దూషించిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలి

**ఐజెయూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జేపి. చందు**

**చందుర్తి (జనంసాక్షి):** ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టులను దూషించడం సిగ్గుచేటని చందుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జేపి చందు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి పేట ఆంధ్ర ప్రభ రిపోర్టర్ శ్రీనివాస రాజు గొల్లపెల్లి యూత్ క్లబ్ కు సంబందించిన వార్త ను పత్రికలో ప్రచురితం చేయగా ఆ యూత్ క్లబ్ కు సంబందించిన బిఆర్ఎస్ అధ్యక్షుడు హరికృష్ణ,చింతల ధర్మయ్య దూషించడాన్ని చందుర్తి ప్రెస్ క్లబ్ శాఖ ద్వారా ఖండిస్తున్నారన్నారు.జర్నలిజం స్వేచ్ఛ కు భంగం కలిగిస్తే ఊరు కుండేది లేదని, దూషణలకు,దాడులకు భయపడేది లేదని హెచ్చరించారు.ఈ సీనియర్ జర్నలిస్ట్ రాచర్ల రాజు,గోలి నరేష్, బత్తుల ఉదయ్ కుమార్,గణేష్ ఉన్నారు.



# మిడ్ మానేరులో దూకి వివాహిత ఆత్మహత్య..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**
వేములవాడ అర్బన్ మండలం లోని అరెపల్లి వద్ద మంగళవారము మిడ్ మానేరు బ్యాక్ వాటర్ లో గుర్తుతెలియని ఓ వివాహిత దూకి ఆత్మహత్య చేసుకుంది. సంఘటన స్థలనికి చేరుకొనిదర్యాప్తు చేస్తున్న పోలీసులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# స్థానిక అవసరాలకు ఇసుక అనుమతులు ఇవ్వాలి

## తాసిల్దార్‌కు కాంగ్రెస్ నాయకులు వినతి

తంగళ్ళపల్లి (జనంసాక్షి):ప్రభుత్వ పనులకు,స్థానిక అవసరాలకు ఇసుకను అనుమతించాలని తాసిల్దార్ జయంత్ కుమార్ కు మండల కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందించారు. పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలంలో ప్రభుత్వ పనులకు,స్థానిక అవసరాలకు ఇసుక కొరత ఉండడంవల్ల నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాల సముదాయాలు, ప్రభుత్వ అభివృద్ధి పనులు ఆగిపోయాయని అన్నారు. మాజీ ఎంపీటీసీ రాము, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి, ఏఎంసి డైరెక్టర్ పర్శరములు, లక్ష్మారెడ్డి ఉన్నారు.






# పకడ్బందీగా అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

## పర్యవేక్షకులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (జనంసాక్షి):** సూపర్వైజర్ లు, సి.డి.పి.ఒ. లు అంగన్ వాడీ కేంద్రాల ను పర్యవేక్షణలు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, ఆంగన్ వాడీ కేంద్రాల పిల్లల హాజరు శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం ఆడ్లూర్ ఎల్లారెడ్డి లోని ఆంగన్ వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఇఓ చందర్, సూపర్వైజర్, సి.డి.పి.ఒ. పాల్గొన్నారు.

# సంప్రదాయ నృత్యకళలకు అపూర్వ ఆదరణ

**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్**

**ఆయనను మర్యాదపూర్వకంగా గోదావరిఖని**

**నృత్యఖని ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపకురాలు గుమ్మడి ఉజ్వల**

**గోదావరిఖని, జనంసాక్షి :** జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్‌ను సోమవారం గోదావరిఖని నృత్యఖని ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపకురాలు గుమ్మడి ఉజ్వల మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గుమ్మడి ఉజ్వలను జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ప్రత్యేకంగా అభినందించారు.దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉన్న కూచిపూడి నృత్యానికి, సంప్రదాయ కళలకు నృత్య ఖని ఆర్ట్ అకాడమీ ద్వారా సింగరేణి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మరింత ప్రచారాన్ని కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి పెద్దలు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ప్రభుత్వానిది అభివృద్ధి మంత్రం

**పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు**

పెద్దపల్లి,అక్టోబర్ 15(జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని 26,27,28 వార్డులల్లో (టి యు ఎఫ్ ఐ యు డి సి) నిధుల, ప్యాకేజి నెం - 2 ద్వారా 75.00 లక్షల రూపాయలతో శ్రీనిఖ హాస్పిటల్ నుండి సాయి టిఫిన్ సెంటర్ వరకు బి.టి. రోడ్డు అండ్ సి.సి.డ్రైనేజీ నిర్మాణం మరియు 29,31 వార్డుల్లో 52.00 లక్షల రూపాయల నిధులతో జెండా చౌరస్తా నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు పెద్దపల్లి మున్సిపల్ ఆఫీస్ బి.టి. రోడ్డు నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు. మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని పలు వార్డులల్లో 1 కోటి 25 లక్షల రూపాయల నిధులతో రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం

మిగతా 2లో..

## చేప పిల్లల పంపిణీ చేపట్టాలి



**గంభీరావుపేట(జనంసాక్షి):**గంభీరావుపేట మండలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ఇంకా జరగకపోవడం మత్స్యకారు కుటుంబాలను ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండలంలోని సుమారు ప్రతి సంవత్సరం 70 లక్షలకు పైగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరిగేది ఈ సంవత్సరం అక్టోబర్ రెండో వారం పూర్తవుతున్న చేప పిల్లల పంపిణీ జరగకపోవడం మత్స్యకార కుటుంబాల్లో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అసలు చేప పిల్లలు పంపిణీ చేస్తారో లేదో అని తెలియని పరిస్థితులు నెలకొన్నాయి మత్స్యకార అధికారులు నిర్లక్ష్యంగా వివరించడంపై టెండర్లు అయినాయో కాలేవు తెలియలేక మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వీరి జీవనోదారం చేపల మిన్నే ఆధారపడి ఉండటం వల్ల కుటుంబాలు రోడ్డు మీద పడే పరిస్థితి ఉందని గంగపుత్ర మండల అధ్యక్షుడు కరువారి శంకర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా త్వర త్వరగా పూర్తిచేసుకుని చేప పిల్లలు వేయాలని కోరుకుంటున్నారు

## ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం



**కోనరావుపేట(జనంసాక్షి):** మండలం మరిమడ్ల గ్రామంలో ఇటీవలి డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన కలకుంట్ల రవిని మరిమడ్ల బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన తరువాత రవిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కుమ్మరి దిలీప్ కుమార్, తిక్కల రాజు, జింక సుధాకర్, జింక రాజేందర్, పుల్కానీ మల్లేశం,జింక అనోక్, బొల్లం శ్రీనివాస్, కోలా శ్రీనివాస్, గొట్టిముకుల శేఖర్, అక్కెనపల్లి శంకరయ్య, కొమ్ము బీమశంకర్ గ్రామ పాలక వర్గం, గంభీరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఐకెపి

## సెంటర్లకు తూకంల పంపిణీ



**గంభీరావుపేట అక్టోబర్ 15 జనంసాక్షి**

గంభీరావుపేట మండల లోని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి ఆధ్వర్యంలో తూకం లా పంపిణీ చేయడం జరిగింది మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ విజయ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు కవర్స్ ఎలక్ట్రానిక్ కాంటలు మ్యాచ్ బాక్సులు అందుబాటులో ఉన్నట్టు తెలిపారు మండలంలోని మల్లారెడ్డిపేట గ్రామానికి కాంటాలు కవర్లు మ్యాచ్లు బాక్సులు అందజేశారు చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి మండల అధ్యక్షుడు హైమద్ డైరెక్టర్ లు ఏడబోయిన ప్రభాకర్ అలె రాజం ఎండి అజాన్ కోటలింగం కృష్ణమూర్తి భూక్యా విట్టల్ సోషల్ మీడియా నాయకులు శంకర్ శేఖర్ సీనియర్ నాయకులు రాజు నాంపల్లి బాలయ్య గణేష్ విట్టల్ పలువురు నాయకులు పాల్గొన్నారు

### మున్నూరు కాపు సంఘం అధ్యక్షుని ఎన్నిక

ముత్తారం(జనంసాక్షి )ముత్తారం మండలం లక్కారం గ్రామ మున్నూరు కాపు సంఘం ఎన్నిక మంగళవారం రోజున ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలలో భాగంగా అధ్యక్షునిగా జయ్యి, ఉపాధ్యక్షునిగా సిరంగి రమేష్, కోశాధికారిగా బర్ల సంతోష్, ప్రధాన కార్యదర్శిగా కొప్పుల మల్లయ్య, సహాయక కార్యదర్శిగా గోపిశెట్టి వేణు, కార్యదర్శిగా సాతిని రాజేశ్వరీ, సభ్యులుగా బర్ల సదన్, గుమ్మడి శ్రీనులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన గుమ్మడి రాజయ్యను కులస్తులు సన్మానించారు.

# పెద్దపల్లిలో కొనసాగుతున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలల బంద్

**రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా కో ఆర్డినేటర్ అల్లెంకి శ్రీనివాస్**



**పెద్దపల్లి,అక్టోబర్ 15(జనంసాక్షి) :** తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పి జి కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ (టి పి డి పిఎంఎ)పిలుపు మేరకు సోమవారం నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ మరియు పి జి కళాశాలలను నిరవధిక బంద్ లో భాగంగా పెద్దపల్లి జిల్లాలో అన్ని డిగ్రీ కళాశాలలు బంద్ పటిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా కో ఆర్డినేటర్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గత 3 సంవత్సరాలుగా కళాశాలల ఫీజు బకాయిలు (ఆర్ టి ఎఫ్) లు చెల్లించకపోవడం వల్ల కళాశాల నిర్వహణ భారంగా మారిందనీ, కళాశాల కిరాయిలు,కరెంట్ బిల్లులు,ఇతర పన్నులు,మరియు సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించక పోవడం వలన వారి కుటుంబాలు కూడా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ విధంగా రాష్ట్రం మొత్తంలో కొన్ని వేల కోట్ల రూపాయల రీ ఇంబర్స్మెంట్ బకాయిలు మంజూరు చేయని మూలంగా మంగళవారం తెలంగాణ వ్యాప్తంగా కళాశాలలన్నీ ఆర్థిక సమస్యల కారణంగా మూసివేసుకునే పరిస్థితి వచ్చిందనీ, తద్వారా కొన్ని లక్షల మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారే అవకాశం ఉందన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆయా కళాశాలల గత 3 సంవత్సరాల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేసి కళాశాలల యాజమాన్యాలకు, సిబ్బంది జీవితాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## గాయత్రి లో ఆంబిషన్ డేలిఎల్

**పెద్దపల్లి,అక్టోబర్ 15(జనంసాక్షి) :** భారత మాజీ రాష్ట్రపతి, ప్రఖ్యాత శాస్త్రవేత్త అయిన డాక్టర్ ఎ పి జె అబ్దుల్ కలాం జయంతిని,పురస్కరించుకుని మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ఆంబిషన్ డే ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తమ తమ భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా వివిధ వేషధారణలో అనగా డాక్టర్, మిలటరీ, ఇంజనీర్, పోలీస్, ఐ ఎ ఎస్ ఆఫీసర్ తదితర వేషధారణలో వచ్చి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ మన భారత దేశానికి ప్రపంచ వ్యాప్తంగా సైన్స్ రంగంలో గొప్ప పేరు తెచ్చిన అబ్దుల్ కలాం ఎందరికో స్ఫూర్తినిచ్చే వ్యక్తి అని అన్నారు. నిద్రపోతే వచ్చేది కల కాదు - నిద్రపోకుండా




చేసేదే కల అని అందుకే విద్యార్థులంతా తమ తమ లక్ష్యాలను నిర్దేశించుకొని, ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సలహాలతో వాటిని సాధించే దిశగా అడుగులు వేసి లక్ష్య సాధనలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భూక్యా గీతిక (9 వ తరగతి), అదీబా అంజుమ్, మహిమ (8వ తరగతి) లు తమ ఆంబిషన్ ల గురించి, వాటిని సాధించే ప్రణాళికల గురించి ఇచ్చిన ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, సృజన, దాడి స్రవంతి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానిది అభివృద్ధి మంత్రం

జరిగిందనీ అలాగే దశల వారిగా పెద్దపల్లిలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని. పట్టణంలో 30 కోట్ల రూపాయల నిధులతోని అభివృద్ధి కార్యక్రమాలకు టెండర్లు పూర్తి చేసుకొని త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని అలాగే పట్టణంలోని శంకర్ గంజ్ లోని ప్రజల సహకారంతో 60 ఫిట్ల వెడల్పుతో డ్రైనేజితో పాటు రోడ్డు నిర్మాణం చేపడుతాం అని ఈ శంకర్ గంజ్ ప్రాంతం నిత్యం ప్రజలతోని రద్దిగా ఉండే ప్రాంతం అని పట్టంలో విద్యుత్ సమస్యలు ఎక్కడ ఎక్కడ ఇబ్బందులు ఉన్న పరిష్కారం చేసి రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.అమృత్ పథకంలో ఆర్డివో కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో 10 లక్షల లీటర్లతో వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసుకోవడం జరిగిందనీ తెలిపారు. .పట్టణంలో త్రాగు నీటి సమస్య లేకుండా చందపల్లి, ఆర్డిఓ కార్యాలయంలో,రంగంపల్లి లో 3 వాటర్ ట్యాంక్ నిర్మాణాలు చెప్పట్టడం జరుగుతుందాని మార్చ్ వరకు త్రాగునిటీ సమస్య లేకుండా చేస్తానని తెలిపారు. రోడ్లు, డ్రైనేజిల నిర్మాణల విషయంలో నాణ్యతతో కూడిన నిర్మాణాలు చెప్పట్టాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి విషయంలో కృత నిశ్చయంతో ఉంది అని తెలిపారు.మార్కెట్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## 18 న జిల్లా స్థాయి సైన్స్ సెమినార్

**జగిత్యాల బ్యూరో(జనంసాక్షి):**హైస్కూల్ విద్యార్థుల కోసం జాతీయ స్థాయి సైన్స్ సెమినార్ 2024 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్: పొటెన్షియల్స్ కన్సర్న్స్ అనే అంశంపై బెంగళూరులోని విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ ఁ టెక్నలాజికల్ మ్యూజియం డైరెక్టర్ తెలియజేసినట్లు 2024 నవంబర్ 20న ముంబైలోని నెహ్రూ సైన్స్ సెంటర్లో జరగనుంది.ఇందులో భాగంగా మన జగిత్యాల జిల్లా లోని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాల లలో 8 వ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులలకు జిల్లా స్థాయా సెమినార్ అక్టోబర్ 18 వ తేది న జిల్లా కేంద్రం లోని టీచర్స్ భవన్ లో నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాధికారి తెలియజేశారు.పాఠశాల నుండి ఒకరికి జిల్లా స్థాయా సెమినార్ కు హాజరు కావచ్చని - పాల్గొనే విద్యార్థి కి 6 నిమిషాల చొప్పున సమయం ఉంటుందని, అయిదు వరకు ప్లకార్డులు ఉపయోగించికోవచ్చుని, మొదటి స్థానం పొందిన విద్యార్థి 29 అక్టోబర్ న రాష్ట్ర స్థాయి లో జరిగే సెమినార్ కు ఎంపిక చేస్తామని అందులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన సెమినార్ 20 నవంబర్ న ముంబై లోని నెహ్రూ సైన్స్ సెంటర్ లో జరిగే జాతీయ స్థాయా కి ఎంపికవుతారని జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తెలియజేశారు.

## జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య



**నిజాంసాగర్ (జనంసాక్షి)**

మండలంలోని మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన చింతల చిన్న రాములు(65) ఆరోగ్యం బాగాలేక జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని చనిపోయినట్లు నిజంసాగర్ ఏ ఎస్ఐ రాజేశ్వర్ తెలిపారు. మృతుడి కుమారుడు కాశీరాం దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకున్నట్లు నిజాంసాగర్ పోలీసులు తెలిపారు.

## విద్యుత్ స్తంభానికి బైకు ఢీకొని వ్యక్తి మృతి.

**ఆర్మూర్, అక్టోబర్ 15 ( జనంసాక్షి):**

ఆర్మూర్ మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన చిన్నారెడ్డి విద్యుత్ స్తంభానికి బైకు ఢీకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఉదయం తెల్లవారుజామున పెట్రోల్ బంక్ సమీపంలో గల విద్యుత్ స్తంభానికి అతివేగంతో బైక్ ఢీకొని మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఏఎస్ఐ లక్ష్మణ్ సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి విచారణ చేశారు. తదనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జర్నలిస్టు యూసుఫ్‌ను వెంటనే విడుదల చేయాలి

అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదని, ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి జర్నలిస్టు యూసుఫ్ పై తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు ఉండవని భావించామని, కానీ అక్రమ కేసుల బనాయింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.జర్నలిస్ట్ యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేసి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, గోదావరిఖని ఏసీపీ ఏం. రమేష్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా ఆబ్కారి శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన , కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**డిసెంబర్ చివరి నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి**

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో చందపల్లి, రాంపల్లి కాలని లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అవసరమైన మౌలిక వసతుల (త్రాగు నీరు, విద్యుత్, డ్రైనేజీ) కల్పనకు డి.ఎం.ఎఫ్.టి ద్వారా నిధులు మంజూరు చేసామని, ఈ పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేసి లబ్ధిదారులు గృహప్రవేశం చేసే విధంగా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నూతన సంవత్సరం లబ్ధిదారులు కొత్త గృహాలలో జరుపుకునేలా చూడాలని కలెక్టర్ పెద్దపల్లి కమిషనర్ ను ఆదేశించారు.

**ఓపి విధులను వైద్యులు పకడ్బందీగా నిర్వహించాలి**

ప్రభుత్వ ఆసుపత్రులలో ఔట్ పేషెంట్ విధులను వైద్యులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా ఆసుపత్రి ,మాత శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లాలోని అవుట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ కౌంటర్లు, వార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, తెలంగాణ డయాగ్నస్టిక్ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఔట్ పేషంట్ చాంబర్ లలో లిస్ట్ పేర్కొన్న ప్రకారం 4 వైద్యులు 12.40 నిమిషాలకు అందుబాటులో లేకపోవడానికి గల కారణాలను కలెక్టర్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు.వివిధ డాక్టర్లు ఏ రకమైన లీవ్ లో ఉన్నారో అడిగి తెలుసుకున్నారు.లీవ్స్ గురించి ముందుగా సూపరింటెండెంట్ కి ఇన్ఫర్మేషన్ ఇచ్చి సాంక్షన్ చేయించుకోవాలని తెలిపారు.ఔట్ పేషెంట్ విధుల సమయంలో వైద్యులు తమ ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహిస్తున్నట్టు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేయడానికి కూడా వెనకాడమని కలెక్టర్ హెచ్చరించారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు, కుంటలను కాపాడే బాధ్యత నాది

- ఆక్రమణలపై పదేళ్లుగా మౌనం దాల్చి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్న బీఆర్ఎస్ నేతలు
- మత్స్యకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,అక్టోబర్ 15(జనంసాక్షి) :** చెరువులను కుంటలను పరిరక్షించి మత్స్యకారులకు అండగా ఉంటానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు.తెలంగాణ మత్స్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారంపట్టణంలోని ఊర చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, ఈ ప్రాంతంలోని చెరువుల, కుంటల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. సుల్తానాబాద్ ప్రాంతంలో చెరువులు, కుంటలు ఆక్రమణకు గురి అవుతున్నాయని, దీనివల్ల తమ ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని పలువురు మత్స్యకారులు సభలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే గతంలో పాలించిన శాతవాహనులు, కాకతీయులు, నైజాంల కాలం నుండి తెలంగాణలో గొలుసు కట్టు చెరువులు ప్రత్యేకతను సంతరించుకున్నాయని చెప్పారు. ఇవి మనకు ప్రకృతి ప్రసాదించిన వరం అని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. రైతులు, మత్స్యకారులు, వీరిపై ఆధారపడి ఎంతోమంది చెరువుల వల్ల ఉపాధి పొందుతున్నారని ,గ్రామాలలో భూగర్భ జలాలు పెంపొందించడానికి, వర్షపు నీరు, వరదలు సైతం ఊర్లలోకి రాకుండా చెరువుల లోకి వెళ్లే విధంగా పూర్వీకులు వీటిని నిర్మించారని చెప్పారు. కానీ అవి ప్రస్తుతం ఆక్రమణలకు గురి కావడం వల్ల ఎన్నో విధాలుగా నష్టం జరుగుతోందని చెప్పారు. తమ ప్రభుత్వం వీటిని పరిరక్షిస్తుంటే బీఆర్ఎస్ పార్టీ ఓర్వలేక పోతుందని విమర్శించారు. చెరువులు, కుంటలను పరిరక్షిస్తామని, ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ల నిబంధనలను అమలు చేస్తామని, మూసి నదిలో నీళ్లు కొబ్బరి నీళ్లలా తయారు చేస్తామని ప్రగల్బాలు పలికిన కెసిఆర్, కేటీఆర్ లు ఇందుకోసం జీవోలు జారీ చేసి గత పది సంవత్సరాలుగా పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటుండగా ఒకరిద్దరు బాధితులను పట్టుకొని మొసలి కన్నీరు కారుస్తున్నారని, కావాలని రాద్ధాంతం చేస్తున్నారని ప్రజలు వీటిని గమనించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి మంచి పనికి అడ్డు పుల్లలు వేయడమే బీఆర్ఎస్ నేతలు లక్ష్యంగా పెట్టుకున్నారని విజయ రమణారావు మండిపడ్డారు. మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఎం.ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, దన్నాయక్ దామోదర్ రావు,డిఎఫ్ఓ భాస్కర్, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, స్థానిక మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి గరిగె శ్రీనివాస్, తొర్రి కొండ ప్రభాకర్ కుమార్ కిషోర్,ఉస్తేం గణేష్ రాజలింగం, పన్నాల రామన్నవేగోళం శంకర్ గౌడ్,తహసీల్దార్ మధుసూదన్ రెడ్డిఎంపీడీవో దివ్యదర్శనరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావును పారిశ్రామిక సహకార సంఘం గరిగె శ్రీనివాస్‌తదితరులు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.

## దుర్గామాతను దర్శించుకున్న పుట్ట మధు



**మంథని, (జనంసాక్షి) :** దుర్గామాత దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ లో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెలకొల్పిన అమ్మ వారిని మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పుట్ట మధూకర్ ని కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు

## టియుఎఫ్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధిగా కే.విద్యాసాగర్



**శంకరపట్నం అక్టోబర్ 15 జనం సాక్షి** శంకరపట్నం మండలం ముత్తారంకి చెందిన కె.విద్యసాగర్ ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియమించారు.ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ గత 6సంవత్స రాలుగా తెలంగాణ ఉద్యమకారుల గొంతుకగా ఉద్యమిస్తున్నాం, అదేవిధంగా నాపై నమ్మ కం ఉంచి నాకు ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యంగా ఉద్యమకారుల గొంతుకగా పనిచేస్తానని తెలియజేశారు. నా నియామకానికి సహకరించిన ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ కి, ముఖ్య సలహాదారుడు ఓరుగంటి ఆనంద్ కి, జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామికి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ మోతె ఎల్లారెడ్డికి, మానకొండూరు నియోజకవర్గం కన్వీనర్ ఎద్ల జోగి రెడ్డికి మండల బాధ్యులకు జిల్లా బాధ్యులకు ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు



**శంకరపట్నం అక్టోబర్ 15 జనం సాక్షి** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఎంఎల్ హెచ్ పి వైద్య బృందం మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డా.గొట్టే శ్రావణ్ మాట్లాడుతూ... ఆరోగ్య మహిళా కార్యక్రమంలో స్త్రీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు థైరాయిడ్, డయాబెటిస్, గర్భకోశ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి, క్యాన్సర్ లాంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. మహిళలు ఆరోగ్య నియమాలు తప్పనిసరిగా పాటించాలని మహిళల ఆరోగ్యమే దేశ ఆరోగ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళలు గర్భిణీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### ఎడపల్లిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఎడపల్లి, అక్టోబర్ 15 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం బతుకమ్మ సంబరాలను మహిళలు ఘనంగా నిర్వహించారు. దసరా పండుగ తర్వాత నిర్వహించే బతుకమ్మ సంబరాలకు ఆడపడుచులు గ్రామానికి చేరుకొని బతుకమ్మను ఎంతో భక్తితో కొలిచారు. కాగితపులు కాకుండా తాజాగా ప్రకృతిలో లభించే గుణక పువ్వు, తంగేడి పువ్వు వంటి వివిధ రకాల పూలతో బతుకమ్మలను ఎంతో అందంగా అలంకరించి బతుకమ్మ ఆటపాటలతో అమ్మవారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్, మాజీ సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరటూరి సత్యనారాయణ, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లింగం, కాంగ్రెస్ నాయకులు మాణిక్ ఎల్లయ్య యాదవ్, బొబ్బిలి శ్రీనివాస్, శంకర్ నాయుడు, పొల్ల భాస్కర్ రెడ్డి, పెరక రాజేశ్వర్, కృష్ణ రెడ్డితో పాటు బ్రాహ్మణ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రసన్న హరికృష్ణకు బీసీ విద్యార్థి సంఘం సంపూర్ణ మద్దతు

### మల్యాల సంజీవ్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు



**సుల్తానాబాద్,అక్టోబర్ 15 (జనం సాక్షి) :** రాబోయే కరీంనగర్–అదిలాబాద్–నిజామాబాద్–మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి,అసిస్టెంట్ ప్రొఫెసర్, విన్నర్స్ పబ్లికేషన్స్ సలహాదారు,పోటీ పరీక్షల విశ్లేషకులు,వేలాది మంది నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిదిద్దిన నిరంతర శ్రామికుడు,విద్యావేత్త ప్రసన్న హరికృష్ణకు బీసీ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు మల్యాల సంజీవ్అన్నారు. జనాభాలో 52% పైగా ఉన్న బీసీలందరూ బీసీ అభ్యర్థి అయిన ప్రసన్న హరికృష్ణకు మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ,బీసీలు అందరం ఐక్యంగా లేకపోవడం వల్లనే రాజకీయాలలో ముందుకు రాలేకపోతున్నాము, ఎమ్మెల్సీఎన్నికను బీసీలు సవాలుగా తీసుకొని పార్టీలకు,కులాలకతీతంగా ఏకమై బిసి ఐక్యతను చాటి చెప్పాలి.ఉమ్మడి నాలుగు జిల్లాల్లో బీసీల సదస్సులను,సమావేశాలను ఏర్పాటు చేసి బీసీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు మల్యాల సంజీవ్ కోరారు.ఈ కార్యక్రమంలో అడ్డగుంట హరీష్ ,తిప్పారా వేణు స్వామి, తిప్పరా వేణి కుమార్ ,బుర్ర సాయికుమార్ ,చిక్కుడు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో హెల్త్ క్యాంప్

### పారిశుద్ధ్య కార్మికులకు రక్త పరీక్షలనిర్వహణ

**సుల్తానాబాద్,అక్టోబర్ 15 (జనం సాక్షి) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనుదీప్ ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపల్ కార్యా లయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించి దాదాపు 50 మంది పారిశుద్ధ్య కార్మికులకు రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఉదయ శ్రీజ ,సింధుజ ,హెచ్ఈవో ఎండి అనీషోద్దీన్ ,ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు ,పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘాన్ని సందర్శించిన లక్నో నాబార్డ్ అధికారులు

### ఆదర్శంగా నిలుస్తున్న ప్రాథమిక పరపతి సహకార సంఘం



**సుల్తానాబాద్,అక్టోబర్ 15 (జనంసాక్షి) :** సుల్తానాబాద్ ప్రాథమిక పరపతి సహకార సంఘాన్ని మంగళవారం లక్నో నాబార్డ్ అధికారులు దాదాపు 30 మంది సందర్శించి సహకార సంఘ సేవలను సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ సంఘ కార్యదర్శి బూర్గు సంతోష్ ను అడిగి తెలుసుకున్నారు. సూపర్ మార్కెట్ వాటర్ ప్లాంట్ తోపాటు సంఘం అందిస్తున్న రుణాలు లాభాలు వివిధ సేవలను లక్నో నాబార్డ్ అధికారులకు వివరించారు. లక్నో నాబార్డ్ అధికారులు సంఘం సేవలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు చేస్తున్న సేవలను అధ్యయనం చేసి తమ ప్రాంతాల్లో కూడా విస్తృత పరిచేందుకు సందర్శించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్ సంఘ సీఈవో బూరుగు సంతోష్ నాబార్డు అధికారులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రజిని పాండే ప్రశాంత్ నాబార్డ్ డిఎం జయప్రకాష్ బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ బ్రహ్మానందరావు ,రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు ,బ్యాంకు మేనేజర్ శశిధర్ రావు తోపాటు సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ



**ముస్తాబాద్ అక్టోబర్ 15 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మెరుగు అంజ గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ,బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియను మెరుగుపరిచేందుకు. గ్రామాల్లోని ఇంటింటికి తిరిగి సభ్యత్వాన్ని అయ్యేవిధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు, మండల నాయకులు సభ్యత్వాలను పరిశీలించి 100శాతం సభ్యత్వ నమోదు చేసి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచేలా సభ్యత్వ నమోద చేపట్టాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కరెడ్ల రెడ్డి.రాజిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు అబ్దుల్ కలాం మార్గదర్శకం

## తెలంగాణ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు శంకర్



**గోదావరిఖని, జనంసాక్షి :** భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను గోదావరిఖని మార్కండేయ కాలనీ లో నిర్వహించారు.జాతీయ అవార్డు గ్రహిత, తెలంగాణ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు ఈదునూరి శంకర్ ముందుగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఈదునూరి శంకర్ మాట్లాడుతూ యువతకు మార్గదర్శగా బహుముఖ నా ప్రతిభ కలిగిన అబ్దుల్ కలాం నేటి యువతకు ప్రేరణత్మకం , యువతను దేశాభివృద్ధి మహా యజ్ఞంలో పాలుపంచుకోవాలని లీడ్ ఇండియా స్థాపించి ఉద్యమించారు నేటికీ లీడ్ ఇండియా కలాం అభిమానులు లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ వేదిక యువతను సన్మార్గంలో నిలిపే పలు అసమాన్య సేవలు కొనసాగించడం హర్షదాయకం.దేశంలో మేసెల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా అబ్దుల్ కలాం నిలిచారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్కమ్ టాక్స్ ఆడిటర్ ఎండి ఇబ్రహీం, నాయకులు బుద్దే గోవర్ధన్, బోళ్ల చంద్రశేఖర్, మాదరబోయిన శ్రావణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# లింగయ్య ఆత్మకుశాంతి చేకూరాలి

## మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, జనంసాక్షి :** లింగయ్య ఆత్మకు శాంతిచేకూరాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం కమలాపూర్ మండలం బీంపెల్లి గ్రామానికి వెళ్లారు.ఈ సందర్భంగా చందర్ కుబుసం లింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కాగా, శ్రీనివాస్ గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, అంతర్గాం మండల రిపోర్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.కోరుకంటి చందర్ వెంట నాయకులు పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, కౌటం బాబు ఉన్నారు.

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఔత్సాహిక నిరుద్యోగ యువకులకు సువర్ణావకాశం



**గంభీరావుపేట అక్టోబర్ 15 జనం సాక్షి** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారు నిరుద్యో యువతకు సువర్ణా అవకాశం కల్పిస్తానని మాట్లాడుతూ, సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్ పై మూడు నెలల ఉచిత శిక్షణతో పాటుగా ఉపాధి అవకాశాలు టీవీ ఇన్స్టాల్ జే సన్ సాఫ్ట్ స్కిల్స్ బేసిక్ కంప్యూటర్ మూడు నెలల ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని జిల్లా ఎస్పీ అన్నారు జిల్లాలో ఔత్సాహిక నిరుద్యోగ యువకులకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత భోజనం, వసతితో మూడు నెలల పాటుగా సీసీటీవీ ఇన్స్టాలైజేషన్ , సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్ పై ఉచిత శిక్షణ ఇచ్చి నైపుణ్యాలు పెంపొందించి హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి నగరాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంజరుగుతుందని జిల్లా ఎస్పీ గారు మంగళవారం రోజున ఒక ప్రకటన జారీ చేశారు.ఔత్సాహిక నిరుద్యోగ యువకులకు 10 సర్టిఫికేట్ తో సంబంధిత పోలీస్ స్టేషన్లో ఈ రోజు నుండి 18-10-2024 రోజు సాయంత్రంలోగా పెరు నమోదు చేసుకోవాలని తెలిపారు.నిరుద్యోగ యువత ఈట్టి సువర్ణావకాశన్నీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఎలాంటి శరతులు లేకుండా రైతులకు బోన్స్ డబ్బులు చెల్లించాలి



**ముత్తారం(జనంసాక్షి )** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పొందుపరిచిన రైతు బోనస్ డబ్బులను ఎలాంటి షరతులు లేకుండా వరి పండించే ప్రతి యొక్క రైతుకు డబ్బులను చెల్లించాలని ముత్తారం బిఅర్ ఎస్ మండల శాఖ అద్యక్షుడు పోతుపేద్ది కిషన్ రేడ్డి డిమాండ్ చేసారు. మంగళవారం రోజున ఓడేడ్ లో ఎర్పాటు చేసినా విలేకర్ల సమవేశం లో అయన మాట్లడుతు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అదికారం లోకి వస్తే రైతులు పండించినా వరి దాన్యనికి క్వింటాలు కు 5వందల రూపాయల బోనస్ ఇస్తామని హమి ఇచ్చి అదికారం లోకి వచ్చిన అనంతరం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించారు ప్రస్తుతం రైతులు 80% సన్న వడ్ల పంటను వేసారని ఆరుగాలం కష్టపడి మందులు పిచికారి చేసి రైతులను నిండా ముంచడమే అవుతుందన్నారు ఎ రైతులు పంటలు వేసారన్నారు ప్రబుత్వం ఎర్పాటు అయిన వంద రోజులలో హమి ఇచ్చినా పథకాలను అమలు చేస్తామని ప్రస్తుతం హైడ్రా మూసి అని ప్రజలను రైతులను ప్రబుత్వం మబ్యాపేడుతుందని అరోపించారు

# సంపత్ ఆకస్మిక మరణం ఏఐటీయుసికి తీరని లోటు

## పార్థివ దేహాంపై అరుణ పతాకాన్ని కప్పి నివాళులు అర్పించిన ఏఐటీయుసి నేతలు



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని జీడీకే 11వఇంక్లైన్‌లో పిట్ సెక్రటరీగా చురుకైన నాయకునిగా విశేష కృషి చేస్తూ ఆకస్మికంగా మోదుల సంపత్ మరణించడం అత్యంత విచారకరమని, ఆయన లేని లోటు పూడ్చ లేనిదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని ఉదయ్ నగర్ లో ఉన్న సంపత్ ఇంటికి వెళ్ళి వారు ఆయన పార్థివ దేహాం పై అరుణ పతాకాన్ని కప్పి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరితోనూ సంబంధాలు కలిగి కలుపుగోలుగా మెదిలిన వ్యక్తి సంపత్ హఠాన్మరణం పొందటం జీర్ణించుకోలేనిదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తన మాటకారి తనంతో మెగా మైన్ జిడికె 11వ ఇంక్లయిన్ లో కార్మికులకు చెందిన సమస్యల పరిష్కారంలో చాతుర్యం ప్రదర్శించడంలో సంపత్ నేర్పరి అని వారన్నారు. అంకితభావం కలిగిన కార్యశీలి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మంచి కామ్రేడ్ ను కోల్పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధాతప్త హృదయాలతో మోదుల సంపత్ కుటుంబ సభ్యులకు ,బంధువులందరికీ ఏఐటియుసి యూనియన్ తమ ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేస్తుందని వారు పేర్కొన్నారు. నివాళులు అర్పించిన వారిలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి నాయకులు మాదన మహేష్, రంగు శ్రీనివాస్, మిట్ట శంకర్, ఎం.చక్రపాణి, సోహెల్, పర్లపెల్లి రామస్వామి, గుర్రం ప్రభుదాస్, రెడ్డి వెంకట స్వామి, నాయిని శంకర్, సిద్దమల్ల రాజు, గొడిశల నరేశ్, ఇనుముల రాజమెగిలి, రొంటాల లింగయ్య, తాని రాజబాబు, ఉప్పులేటి తిరుపతి, అటికేటి రాజు, పొన్నం రంజిత్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# జీడీకే.1 అండ్ 3వ గనుల్లో విధులు నిర్వహిస్తున్న

## ఉద్యోగులతో మల్టిడిపార్ట్‌మెంటల్ సమావేశం



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీడీకే 1 అండ్ 3 ఇంక్లయిన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులతో 'మల్టి డిపార్ట్ మెంటల్' సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. సమావేశానికి ఆర్‌జీ-1 జీఎం లలిత్ కుమార్ ఆధ్వర్యంలో మన సంస్థ..మన గని..మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం మొదటి, రెండవ బదిలీలలో చేపట్టారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం సందేశాత్మక వీడియో ప్రదర్శించడం జరిగినది.ఈ సందర్భంగా కమిటి సభ్యులు సింగరేణి సంస్థ (చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్) ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనుల పై 'మల్టి డిపార్ట్‌మెంటల్ సమావేశం'నిర్వహించారు.ఇందులో భాగంగా సంస్థ పురోభివృద్ధికి సాధించవలసిన అంశాల గురించి తెలియజేస్తూ మన సంస్థ, మన గని, మన భాధ్యతలను వివరించే ఇట్టి మల్టిడిపార్ట్ మెంటల్ సమావేశం నిర్వహిచడం ద్వార తమ వంతుగా ప్రతి ఒక్కరు వివిధ సలహాలు ఇవ్వడం ద్వారా సంస్థపై అంకితభావం, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలు పెంచటానికి సంస్థను ముందుకు తిసుకుపోదాం అనే నినాదంతో కంపెని వ్యాప్తంగా సమావేశాలను నిర్వహించారు. ప్రధానంగా ప్రతి ఒక్కరు సమిష్టి కృషితో నాణ్యత..రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను ప్రణాళికల ద్వార సాధిస్తే సంస్థ లాభాల భాటలో పయనిస్తుందని తెలిపారు. సంస్థ పురోభివృద్ధిలో దూసుకపోయినపుడు సంక్షేమాభివృద్ధి కూడా సాధ్యపడుతుందని తెలిపారు.భూగర్బ గనులలో యంత్రాల వినియోగ సమయం పెంపొందించినప్పుడే కంపెనీకి వ్యయం తగ్గి లాభాలు చేకూరుతాయని సూచించారు.ప్రస్తుతం ఉత్పాదకత వ్యయం కన్నా ఉత్పత్తి వ్యయం ఎక్కువగా ఉన్నందునా యంత్రాలను సరైన సమయం వినియోగించి ఉత్పత్తి శాతం పెంచుకోవాలని సూచించారు. మల్టిడిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి లోని గనులు వాటి పని తీరు గురించి వివరించడం జరిగినది. ఉత్పత్తి ఉత్పాదకత, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తరలింపు, నెలల వారిగా నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాదించుటకు ప్రణాళికల గురించి వివరించారు. ఈ ఆర్ధిక సంవత్సరం ఆర్ జి 1 ఏరియాకు నిర్ధేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి వివరించారు. కంపెని చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, రాబోయే రోజులలో కంపెని చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు తదితర విషయాలు వివరించారు. బొగ్గు నాణ్యత ప్రమాణాలు మెరుగు పరుచుటకు చేపట్టవలసిన ప్రణాళికలు, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ప్రమాద రహిత సింగరేణిగా 'జీరో హార్మ్' సంస్థగా రక్షాణ సూత్రాలు పాటించాలని, ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవలో వివరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు ఎల్.రమేష్, పి.రమేష్, సాయిప్రసాద్, డి.రమేష్, రాజన్న,ఎం.రవీందర్‌రెడ్డి, ఇక్బాల్ షరీఫ్,కె.శ్రీనివాస్, మల్లేశం,రంగు శ్రీను, నాయకులు, ఎగ్జిక్యూటివ్ స్టాఫ్, సూపర్వైజర్ స్టాఫ్, టెక్నీషియన్స్ అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు



**మంథని, (జనంసాక్షి) :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కమాన్ పూర్ మండల కేంద్రంలోని గోకుల్ నగర్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ సాన సురేష్ ను తన నివాసంలో మంగళవారం మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పి చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. ఈ సందర్బంగా రోడ్డు ప్రమాదం ఎలా జరిగింది, ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది అంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె గ్రామంలో గడ్డం రాజమల్లమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని, గుండారం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ భీఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లంపల్లి అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెండ్లి నారాయణ ని పుట్ట మధు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంథని మండలం ఎగ్లాస్ పూర్ గ్రామంలో కటుకు కొమురయ్య పటేల్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని, గోపాల్ పూర్ గ్రామంలో గుంటుకు సత్తయ్య, పుప్పాల మల్లక్క ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పుట్ట మధు పరామర్శించారు.

# రైతులకు అవగాహన

**చొప్పదండి, అక్టోబర్ 15 (జనం సాక్షి)** :చొప్పదండి మండలో రైతు నేస్తం కార్యక్రమము ద్వారా మండలం లో రైతు లకు శనగ పంట , ఇతర పంటల చీడపీడల పై డ్రోన్ వాడకం ,వాటి యొక్క ఉప యోగం పై శాస్త్రవేత్తల చే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు శ్రీమతి ప్రియాదర్శిని గారు,వ్యవసాయ అధికారి,విస్తరణ అధికార్లు, రైతులు పాల్గొన్నారు.



## చొప్పదండి ప్రాథమిక సహకార సంఘమును సందర్శించిన డిసిసి బి బ్యాంకు బృందం



**చొప్పదండి, అక్టోబర్ 15 (జనం సాక్షి ):** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ను పశ్చిమ బెంగాల్,ఉత్తర్ ప్రదేశ్,ఆంధ్ర ప్రదేశ్ డి సి సి బి బ్యాంకు బృందాల సభ్యులు మంగళవారం సందర్శించారు.ముఖ్య అతిధులుగా శ్రీమతి రజనీ పాండే, ప్రశాంత్ దుబే లక్నో డిజిఎం క్షేత్ర సందర్శన నిమిత్తం చొప్పదండి సహకార సంఘమును సందర్శించారు. సహకార సంఘం సందర్శనకు వచ్చిన బృందం సభ్యులకు సహకార బ్యాంక్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ సంఘం అభివృద్ధి గురించి, సంఘం పొందిన అవార్డులు ఎన్సీడీసీ, నాప్స్ స్కాబ్ రైతులకు ఇస్తున్న రుణాలు, ఎరువులు పురుగు మందులు గోదాముల గురించి వివరించారు. సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ సంఘం ద్వారా రైతులకు చేస్తున్న పలు సేవలు గురించి వివరించారు. కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకు మాకు ఆర్థికంగా సహాయం చేసి రైతులకు సకాలంలో పంట రుణాలు ,దీర్ఘకాలిక రుణాలు రైతులకు అందే విధంగా తోడ్పడుతుందన్నారు. ఇఫ్కో కంపెనీ రైతులకు సరిపడా ఎరువులను సరఫరా చేస్తున్నారని తద్వారా రైతులకు సకాలంలో ఎరువుల కొరత లేకుండా గోదాముల్లో నిలువ చేస్తున్నామని తెలిపారు. ఇఫ్కో కంపెనీ సంఘానికి ఉచితంగా డ్రోన్ అందించిందని తద్వారా రైతులు వారి పంట పొలాలకు డ్రోన్ ద్వారా పిచికారి చేస్తున్నారని కూలీల కొరతను అధిగమిస్తున్నారని తెలిపారు. పంట రుణం పొందిన ప్రతి రైతుకు పంట పెట్టుబడి కింద అదనంగా ఒక ఎకరాకు 20వేల రూపాయల చొప్పున రుణ సదుపాయం అందిస్తున్నామని, సొసైటీ సభ్యుడు చనిపోతే 15000 దహన సంస్కారాల నిమిత్తం అందజేస్తున్నామని, సొసైటీ సిబ్బందికి, రైతులకు ఇన్సూరెన్స్ సొసైటీ తరపున చేయించామని తెలిపారు. సంఘ సెక్రటరీ కళ్లెం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సొసైటీ పాలకవర్గం సహకారంతో, సొసైటీ సిబ్బంది అంకితభావంతో పని చేయడం ద్వారానే సంఘానికి దేశవ్యాప్త గుర్తింపు రావడం జరిగిందని తెలిపారు.సంఘంలో జరుగుతున్న లావాదేవీల గురించి వివరించారు కార్యక్రమంలో నాబార్డ్ డి డి ఎం జయప్రకాష్ , కేడీసీసీబీ డీజీఎం బ్రహ్మానంద రావు ,సంఘం డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, లంబు రాజిరెడ్డిరెవెల్లి బాలయ్య ,నాంపల్లి మల్లయ్య ,మంగాలారపు మల్లారెడ్డి సంఘ సిబ్బంది పాల్గొన్నారు

## నేటి నుండి రెండు రోజులపాటు 53వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు

### కార్పోరేట్ జీఎం (రక్షణ) చింతల శ్రీనివాస్



యైటీంక్లయిన్ కాలని అక్టోబర్ 15 (జనంసాక్షి) : నేటి నుండి రెండు రోజులపాటు 53వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్పోరేట్ జీఎంచ(రక్షణ) చింతల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రెస్క్యూ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన విలేకరుల సమావేశంలో డివిజన్ జీఎం ఎల్వీ సూర్యనారాయణ, రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా 6 టీములు పాల్గొంటాయని, ఆర్జీ-1 ఏరియా ఒక టీము, ఆర్జీ-2,3 మరియు ఎఎల్పీ కలిసి ఒక టీం, శ్రీరాంపూర్ ఒక టీం బెల్లంపల్లి-మందమర్రి, భూపాలపల్లి, కొత్తగూడెం-ఎల్లందు మరియు మణుగూరు ఒక టీముగా పాల్గొంటాయని, అలాగే ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిలో 16 మందిని ఎంపిక చేసి 15 డిసెంబర్ నుండి 20వ తేది వరకు బిసిసిఐ ధన్‌బాద్‌లో జరుగు జాతీయా స్థాయి రెస్క్యూ పోటిలలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ పోటిలకు ముఖ్య అతిధులుగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్ (పీపీ అండ్ పా) జి వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ భూషణ్ ప్రసాద్ సింగ్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్ ఏం.సావర్కర్, డిఎంఎస్, డిడిఎంఎస్ అధికారులు పాల్గొంటారని, అలాగే కార్పోరేట్ స్థాయి జనరల్ మేనేజర్లు మరియు యునియాన్ల ప్రతినిధులు హాజరు కానున్నారు. ఈ పోటిలకు డిఎంఎస్ అధికారులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారినీ తెలిపారు. ప్రధమ చికిత్స, డ్రిల్ మరియు కవాతు, రెస్క్యూ రిలే ఈవెంట్, స్టాటుటరీ మరియు థియరీలలో పోటీలు నిర్వహించడం జరుగుతాయని, టిమ్ సభ్యులకు ఈపోటిలు జీడికే 7ఎల్ఇపి భూగర్భ గనిలో మరియు మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో పోటిల ఏర్పాట్లను పరిశీలించి ఆహ్వానితులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండే విధంగా చూడాలని అధికారులకు జీఎం రక్షణ కార్పోరేట్ చింతల శ్రీనివాస్ తగు సూచనలు చేశారు. ఈ సమావేశములో వకీల్‌పల్లి ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, డిజిఎం (పర్సనెల్) ఎస్.అనిల్ కుమార్, రెస్క్యూ సూపరింటెండెంట్ బింగి మాధవ రావు, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇడీ మురళీకృష్ణ, డిజిఎం ధనుంజయ, డిజిఎం ఎస్ఏంటిసి విజయ్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, మేనేజర్ ఐటి నారాయణ, డీజీఎం డివైపిఎం నల్లివెల్లి వేణుగోపాల్, ఫారెస్ట్ అధికారి నవిన్ కుమార్, రెస్క్యూ ఇన్స్ట్రక్టర్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాన్ డబ్బా లో చోరీ

**ముస్తాబాద్ అక్టోబర్ 15 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల నామాపూర్ చౌరస్తా లో అర్ధరాత్రి పాన్ డబ్బాలో దొంగలు చొరబడి నగదు, దొంగిలించినట్లు పాన్ డబ్బా నిర్వాహకులు తెలిపారు ముస్తాబాద్ మండలం నామాపూర్ చౌరస్తా వద్ద హొటల్లో చోటుచేసుకుంది నామాపూర్ గ్రామానికి చెందిన లచ్చన్నగారి లింగం బతుకుదెరువు కోసం హొటల్ నడుపుకుంటూ జీవిస్తుండేవాడు అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు హొటల్లో చొరబడి 2 వేలు రూపాయల నగదును తినుబండారాలు, వస్తువులు, దొంగలించినట్లు హొటల్ యజమాని పోలీసులకు తెలిపారు. ఘటన స్థలానికి ఎస్సై చేరుకొని పూర్తిస్థాయిలో పరిశీలించారు, హొటల్ యజమాని వివరాలు అడిగి తెలుసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై గణేష్ తెలిపారు



## మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ జడ్పీచైర్మన్

**ముత్తారం( జనంసాక్షి)**ముత్తారం మండలం మచ్చుపేట,హరిపురం, ఖాజీపల్లె గ్రామాల్లోని బాధిత కుటుంబాలను మంగళవారం రోజున మాజీ పెద్దపల్లి జెడ్పీ చైర్మన్,పుట్ట మధు పరామర్శించారు. మచ్చుపేట గ్రామానికి చెందిన కోట సతీష్, అదే గ్రామానికి చెందిన కోట శ్రీనివాస్ అనారోగ్యంతో బాదపడుతుండగా ఇటీవల మరణింగా కుటుంబ సభ్యులను హరిపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు అడ్డూరి లింగయ్య తల్లి రాజమ్మ ఇటివల మరణించగా వారి కుటుంబాలను మాజీ జడ్పి చైర్మన్ పరామర్శించారు.అదేవిధంగా లక్కారం గ్రామపంచాయతీ పరిధిలోని ఖాజీపల్లె గ్రామానికి చెందిన అబ్బు మధునమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందగా మృతి ర్యాలీ పార్థివదేహానికి సందర్శించి పూలమాలలు వేసి నీవల్ల అర్పించి నృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి,వైస్ ఎంపీపీ సుదాటి రవిందర్ రావు,మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి తిత్తుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు గాధం నారాయణ, అంజయ్య, తిరుపతి, పందిళ్ళ శంకర్, బక్కయ్య తోపాటు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రేపు 8ఎ గని మృత కార్మికుల 21వ వర్ధంతి



**యైటీంక్లయిన్ కాలని అక్టోబర్ 15 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో జీడీకె. 8ఎ గనిలో 10 అక్టోబర్ 2003నాడు అర్ధరాత్రి గని ప్రమాదంలో పదిమంది మరణించి సందర్భంగా వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేటికీ 21 సంవత్సరాలు అయినది ఆరోజు జరిగిన గనిలోని పైకప్పు కూలడంతో సింగరేణిలోనే అతిపెద్ద ప్రమాదం జరిగింది. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా గురువారం ఉదయం ఏడు గంటలకు 8ఏ స్తూపం వద్ద 21వ వర్ధంతి సభ నిర్వహిస్తున్నట్లు మృత కార్మికుల కుమారులు తెలిపారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో కార్మికులు, కార్మిక నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు, కాలనీ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సెల్ ఫోన్ కు బానిస అవుతున్న యువత



**ముస్తాబాద్ అక్టోబర్ 15 (జనం సాక్షి)**నేటి సాంకేతిక యుగంలో చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకూ సెల్ ఫోన్ వల యంలో చిక్కుకుపోయారు. డబ్బు లావాదేవీలతో సహా వినోదానికి, కాలక్షేపానికి ఇలా అన్ని అంశాలతో సెల్ ఫోన్ ముడి పడిపోయిందిఫోన్ అందరినీ కట్టుబాని సలుగా మార్చుకుంది. ఉదయం నుంచి రాత్రి నిద్రపోయే వరకూ తనపై ఆధారపడేలా మలుచు కుంది. యువతీయు వకులు, విద్యార్థులైతే అరచేతిలో స్మార్ట్‌ఫోన్లను పెట్టుకొని పొద్దస్తమానం వాటితోనే కాలక్షేపం చేస్తున్నారు.గంటల కొద్దీ చాటింగ్ చేస్తూ సమయాన్ని వృథా చేస్తున్నారు. సోషల్ మీడియాకు బానిసలైపోతున్నారు.ప్రత్యక్ష ఫ్రెండ్స్ కంటే ఆన్ లైన్ మిత్రులే ఎక్కువగా ఉంటున్నారు. మానవ సంబంధాలు తక్కువై కేవలం హాయి. బాయ్ పలకరింపులతోనే సరిపెడుతున్నారు.అతిగా ఫోన్ వాడడం, మాట్లాడడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కంటి చూపు మందగించ డమే కాకుండా జ్ఞాపక శక్తి మందగిస్తున్నది. ఇక చిన్న పిల్లల్లో సృజనా త్మకత తగ్గిపోతున్నది. రోజులో ఫోన్ ఎంత తక్కువ వాడితే అంత మంచిదని, 8 ఏళ్ల లోపు పిల్లలకు ఫోన్లు ఇవ్వకపోవడం బెటర్ అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు

## గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

### నా వంతు చిరు సహాయం చేశా తిరుపతిరెడ్డి



**రాయికల్,అక్టోబర్ 15 ( జనం సాక్షి ):** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన సుతారి తిరుపతి రెడ్డి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి తన వంతు సహాయంగా సొంత డబ్బులతో ఒక్కొక్కరికి రెండు యూనిఫాంలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచడానికి కష్టపడుతున్న సఫాయి కార్మికులకు నా వంతు చిరు సహాయం చేశానని మన ఇంటి ముందున్న మురికి కాలువను సఫాయి కార్మికులు మురుగు వాసన వచ్చినప్పటికీ వాళ్లు కష్టపడుతూ మనకు మురుగువాసనకు రాకుండా శుభ్రం చేస్తున్నారు వారికి నా వంతు సహాయం చేశానని తిరుపతిరెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ లైసెట్టి శేఖర్, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, ఫాక్స్ చైర్మన్ రాజలింగం,కారోబార్ రాజేందర్,లోకిని రాజేందర్,బత్తుల శంకర్,పచ్చుడాల శివకుమార్, వేల్పుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కమ్మర్పల్లి15అక్టోబర్(జనంసాక్షి)** కమ్మర్పల్లి మండల కేంద్రంలో 2001-2002 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు అందరూ మంగళవారం రోజున స్థానిక ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఆనాటి గురువులైన రుక్మయ్య, దామోదర్,రాజేశ్వర్,గంగాధర్ లను ఘనంగా శాలువలతో సన్మానించి గురువుల యొక్క ఆశీస్సులను విద్యార్థిని విద్యార్థులు తీసుకున్నారు. ఆప్యాయంగా ఒకరిని ఒకరు పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని ఆనాటి తరగతి గదిలోని మధురాస్మృతులను గుర్తు చేసుకొని ఉత్సాహంగా ,ఉల్లాసంగా రోజంతా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు గుడ్ల నవీన్, మైలారం సుధాకర్, గోపిడి రమేష్,భాగ్యరాజ్,జగన్, అరుణ్,భూపేష్,అనిల్, బాలరాజ్ ,ప్రవీణ్, సృజన,మంజుల,స్రవంతి, సృజన ఆనాటి విద్యార్థినీ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

## జీడీకే.ఓసీపీ-5లో బడాకానా కార్యక్రమం



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్‌జీ-1 పరిధి జీడీకే .ఓసీ-5 ఆవరణలో ఉజ్వల సింగరేణి-ఉద్యోగుల పాత్ర బడకాన సహపంక్తి బోజనాలు మంగళవారం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, సింగరేణి ఆర్‌జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్ ముఖ్య అతిథితులుగా హాజరయి బోజనాల కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ బంగి అనిల్‌కుమార్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు భూగర్భ బొగ్గు గనుల్లో పని చేస్తూ ఎంతో ఒర్పుతో నిరంతరం శ్రమతో బొగ్గును వెలికి తీస్తూ వారి కన్నులలో వెలుగును చూడటానికి సీఎం రేవంత్‌రెడ్డి , డిప్యూటి సియం మల్లు బట్టి విక్రమార్క ఆదేశాలతో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు బడాకాన అన్నదానం నిర్వహించడం అభినందనీయం అని కొనియాడారు.ఈ అన్నదానంతో అందరు కలిసికట్టుగా బోజనాలు చేస్తూ ఒకరినొకరు కష్టసుఖాలు పాలుపంచుకోవచ్చని తెలిపారు.ఇది ఒక గొప్ప కార్యక్రమం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి.వో.చంద్రశేఖర్, స్థానిక కార్పోరేటర్ పెద్దల్లి తెజస్వని ప్రకాష్, అధికారులు రమేష్, రమేష్‌బాబు, అనిల్‌గబాలే, శ్రీనివాస్, పిసి పటేల్ కంపెని రవీందర్, నాయకులు ప్రభుదాస్, సదానందం, సంక్షేమాదికారి ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరి వేయాలి

### జిల్లా పశువైద్యాధికారి శంకర్



**రామగుండం, జనంసాక్షి :** మండలంలోని రైతులు పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి వేయాలని జిల్లా పశువైద్యాధికారి శంకర్ అన్నారు. అంతర్గం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మంగళవారం 142 పాడి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసి మాట్లాడారు.మండలంలోని ప్రతి గ్రామంలో పశువైద్యాధికారులు శిబిరాలు నిర్వహిస్తారని. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గేదెలు. ఆవులు. ఎద్దులకు టీకాలు ఉచితంగా వేస్తారని తెలిపారు. పశువులకు ఇతర వ్యాధులు సోకినా వైద్య అధికారులకు తెలిపి నివారణ చెర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి పల్లె ప్రసాద్.సిబ్బంది చంద్రశేఖర్. నర్సయ్య. గోపాల మిత్రులు తిరుపతి. శ్రీనివాస్. సంజీవ్ రైతులు పాల్గొన్నారు.

## వినయ్ రెడ్డికి రీతిక తల్లితండ్రుల కృతజ్ఞతలు

### బాలిక శాస్త్ర చికిత్సపై ప్రత్యేక చొరవ, ఎల్వోసి ఇప్పించినందున



**ఆర్మూర్, అక్టోబర్ 15 ( జనం సాక్షి):**పేద కుటుంబం,శాస్త్ర చికిత్స జరగక ఇబ్బందులకు గురవుతున్న బాలికకు ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి శాస్త్ర చికిత్స చేయించి వారి కుటుంబానికి ఆపద్బాంధవుడిగా నిలిచారు.వివరాల్లోకి వెళ్తే ఆర్మూర్ పట్టణం జిరాయత్ నగర్ లోని రాంనగర్ లో గల జెస్సు రవికుమార్, లావణ్య దంపతుల కుమార్తె రితిక (13)కు వెన్నపూస వంకరగా ఉండి క్లిష్టమైన చికిత్స కోరకు నానా ప్రయత్నాలు చేశారు.హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో గల ఆర్థోపెడిక్ విభాగంలో బాలికకు రూ. 2 లక్షల 50 వేలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు.ఈ విషయం వినయ్ రెడ్డి దృష్టికి రాగా సానుకూలంగా స్పందించి బాలికకు రూ. ఒక్క లక్ష 25 వేల రూపాయల ఎల్ఓసిని ఇప్పించి,ఆరు నెలల నుండి జాప్యం జరుగుతున్న చికిత్సను వైద్యాధికారులతో మాట్లాడి త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. సంబంధిత వైద్యాధికారులు 8 గంటలు శ్రమించి శాస్త్ర చికిత్సను కొద్ది రోజుల క్రితం విజయవంతం చేశారు.వినయ్ కుమార్ రెడ్డి చొరవ చూపి కూతురికి అవసరమైన ఎల్ఓసి అందించడంతో పాటు చికిత్స తొందరగా జరిగే విధంగా చేసినందుకు రితిక తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## పోగొట్టుకున్న ఫోన్ వెతికి ఇప్పించిన ఎస్సై




**ఏర్గట్ల అక్టోబర్ 15 (జనంసాక్షి)** నిజామాబాద్ జిల్లాఏర్గట్ల మండలం గుమ్మిరాల గ్రామానికి చెందిన పసుల భరత్ తన మొబైల్ ఫోన్ పోగొట్టుకొని ఏర్గట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేయగా ఎస్సై రాము సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ కనుగొని ఈరోజు ఫిర్యాదు దారుడికిఅందించడం జరిగినది. మొబైల్ అందుకున్న భరత్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలా ఎవరైనా ఫోన్ పోయినచో వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవలసిందిగా ఎస్సై తెలియజేశారు.

# ఆర్‌జీ-3 వాహన టెండర్లలో గోల్‌మాల్

### అధికారుల చేతివాటంతో నిర్వాసితులకు తీవ్ర అన్యాయం

### సీఎండీకి, విజిలెన్స్‌కు బాధితుల ఫిర్యాదు



**రామగిరి, జనంసాక్షి :** ఆర్జీ-3 డివిజన్ పరిధిలో సింగరేణి వాహన టెండర్లలో గోల్‌మాల్ జరుగుతోందని భూనిర్వాసితులైన బాధితులు పొన్నం బాలక్రిష్ణ, మేడగోని నరెందర్‌లు మంగళవారం సెంటినరీ కాలనీలో విలేకరులతో తమ గోడు వెళ్లబోసుకున్నారు.సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతగా భూనిర్వాసితులకు ఉపాధి కల్పనలో భాగంగా అద్దె వాహనాలు ఏర్పాటు చేసుకునుటకు అవకాశం కల్పించిందని దీనిని పారదర్శకంగా అమలు చేసి నిర్వాసితులకు టెండర్ నిర్వహణ ద్వారా వాహనాలు పెట్టుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత స్థానిక డివిజన్ అధికారులపై ఉందన్నారు.కానీ ఆర్జీ-3 డివిజన్ పరిధిలో జీఎం సుధాకర్‌రావు మరియు పర్చేజ్ అధికారి ఈమని నాగేశ్వర్‌రావులు భూనిర్వాసితుల వాహనాల టెండర్లలో చేతివాటం ప్రదర్శిస్తున్నారని, దాంతో అర్హులను అనర్హులుగా, అనర్హులను అర్హులుగా చిత్రీకరించి నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేస్తూ తద్వారా ఒక్కో వాహన టెండర్ అనర్హులకు కేటాయించే క్రమంలో సుమారు రూ. లక్ష వరకు వసూలు చేస్తూ అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగా ఎంక్వయిరీ నం. ఆర్.311700398 ద్వారా తేది: 16-02-2018 తేదీన తీసిన లక్కీ డ్రాలో తమ బంధువులు రెండు అద్దె వాహనాలకు ఎంపికయ్యారని, అట్టి డ్రా విజేతల టోకెన్ నం. 601, 626లుగా తెలిపారు. కాగా టెండర్ నిబంధనల ప్రకారం ఒక నిర్వాసిత కుటుంబంలో లక్కీ డ్రా ద్వారా ఎన్ని వాహనాలు పెట్టుటకు ఎంపికయినా ఒకరికి మాత్రమే అవకాశం కల్పిస్తామని, గతంలో మా కుటుంబ సభ్యులకు సంబంధించి ఇప్పటికే అద్దె వాహనాలు నడుస్తున్నందున మాకు అద్దె వాహనం పెట్టుటకు అనుమతించలేదు. కానీ ఎంక్వయిరీ నం. ఆర్.312000055 ద్వారా తేది: 12-052020 లో టోకెన్ నం. 229 ద్వారా విజేతగా నిలిచి వాహనం ఇప్పటి వరకు కొనసాగుతుండగా అదే కుటుంబానికి చెందిన మరో వ్యక్తికి ఎంక్వయిరీ నం. ఆర్.312400058 ద్వారా తేది: 27-05-2024 రోజున తీసిన డ్రా ద్వారా టోకెన్ నం. 128కు వాహనం నడుపుకునుటకు అవకాశం కల్పిస్తూ ఎల్.వో జారీ చేశారు. ఇదే విషయంగా మేము గతంలో అనేక సార్లు ఆర్జీ-3 జీఎం గారిని, పర్చేజ్ అధికారి గారిని కలిసి తమ తండ్రి ల్యాండ్ లూజర్‌గా ఉన్నప్పటికీ వాహనాల కోసం దరఖాస్తు చేసుకున్న అన్నదమ్ములమైన మేము వేర్వేరు కుటుంబ సభ్యులమని మాకు పెళ్లిల్లయి వేరుగా బ్రతుకుతున్నాం కాబట్టి మాకు వాహనం పెట్టుకునే అవకాశం కల్పించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా నిబంధనలు అనుమతించవు అని తిరస్కరించారని తెలిపారు. ప్రస్తుతం ఆర్జీ-3 అధికారులు చేతివాటంతో పై ఎంక్వయిరీ నంబర్ ద్వారా ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములకు వారి తండ్రి ల్యాండ్ లూజర్‌గా ఉన్న భూమిపై అవకాశం కల్పించారు. అందుకు పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయి అని ఆరోపించారు. గతంలో కూడా ఇదేవిధంగా వాహనాలు కేటాయించడానికి ప్రయత్నించగా విషయం బయటకు పొక్కడంతో ఎల్‌వోలు రద్దు చేశారు. భూనిర్వాసిత అద్దె వాహనాల టెండర్లలో పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరుగుతున్నది. విషయం బయటకు వస్తే వాటిని రద్దు చేయడం లేదంటే యదావిధిగా అక్రమంగా టెండర్లు కొనసాగించడం జరుగుతున్నదని ఆరోపిస్తూ భూనిర్వాసిత అద్దె టెండర్లలో జరుగుతున్న అవినీతి, అధికారుల చేతివాటంపై సమగ్ర విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు చేపట్టి భూనిర్వాసితులకు న్యాయం చేయాలని సింగరేణి సీఅండ్ఎండీతో పాటు డైరెక్టర్ పా (చీఫ్ విజిలెన్స్ అధికారి)కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

## విద్యుదాఘాతంతో గొర్రె మృతి



**ముత్తారం(జనంసాక్షి)**మంథని మండల కాకర్లపల్లి గ్రామానికి చెందిన మీరాల సతీష్ కు చెందిన పిల్ల తల్లి గొర్రె విద్యుదాఘాతంతో మృతి చెందింది.మంగళవారం రోజున ముత్తారం మండలం రామకృష్ణపూర్ (ఇప్పల్లపల్లి) గ్రామ శివారులో గొర్రెలు మేస్తుండగా ట్రాన్స్ ఫార్మర్ దగ్గర వెళ్లి ఒక్క గొర్రె విద్యుత్ శాఖ తగిలి సుడి గొర్రె అక్కడిక్కడే మృతి చెందింది. మృతి చెందిన గొర్రె విలువ సువ వారు 20 వేల రూపాయలుంటుందని, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గొర్రల యజమాని వేడుకున్నారు.

## నేర స్థలం పరిశీలన సాక్షులను విచారణ

**రాయికల్, అక్టోబర్ 15 ( జనం సాక్షి):**రాయికల్ మండలం తాట్లవాయి గ్రామానికి చెందిన పాలెపు సురేష్ తండ్రి సాయిలు, 32 సంవత్సరాలు, ఎస్సీ మాదిగ అనునతడిని అదే గ్రామానికి చెందిన ఆకుల మల్లేశం తండ్రి దుమ్ములు, ము కాపు మరియు నందగిరి గోపాల్, ముదిరాజ్ అనే వ్యక్తులు కులం పేరుతో దూషించి చేతులతో కొట్టిన విషయమై పిర్యాది పాలెపు సురేష్ ఫిర్యాదుపై సోమవారం రోజున పోలీస్ స్టేషన్లో ఆ ఇద్దరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినది. కాగా కేసు దర్యాప్తు గురించి మంగళవారం రోజున జగిత్యాల డిఎస్పీ తాట్లవాయి గ్రామానికి వచ్చి నేర స్థలమును పరిశీలించి, సాక్షులను విచారించినారు.



## జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య



నిజాంసాగర్ అక్టోబర్ 15 (జనంసాక్షి) మండలంలోని మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన చింతల చిన్న రాములు(65) ఆరోగ్యం బాగాలేక జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకొని చనిపోయినట్లు నిజంసాగర్ ఏ ఎస్ఐ రాజేశ్వర్ తెలిపారు. మృతుడి కుమారుడు కాశీరాం దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకున్నట్లు నిజాంసాగర్ పోలీసులు తెలిపారు.

## రైతు వేదికల ద్వారా రైతు నేస్తం



**రామగిరి, జనం సాక్షి:**తెలంగాణ ప్రభుత్వం రైతు వేదికల ద్వారా ప్రతి మంగళవారం రైతు నేస్తం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రైతునేస్తం ద్వారా శాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధకులు,వ్యవసాయ శాఖ అనుసంధానంతో రైతులకు ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయంలో తీసుకోవాల్సిన మెలుకువల్ని .. సూచనలు అందజేస్తుంది. అందులో భాగంగా టీ ఫైబర్ సేవలను వినియోగించుకోవాలని ఢిల్లీలో ఏర్పాటుచేసిన టిఫైబర్ సమ్మిట్ నీ ఐ. టీ. మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభిస్తూ రత్నాపూర్ రైతువేదిక లో ఉన్న అధికారులతో మరియు రైతులతో మాట్లాడుతూ టీ ఫైబర్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు టీ ఫైబర్ సేవలు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మంథని ఏ డీ ఏ అంజనీ, కే వి కే శాస్త్రవేత్తలు, ఏ ఈ ఓ ఎస్, రైతులు పాల్గొన్నారు.